
సాక్షి
బాపట్ల
శనివారం । 21 । అక్టోబర్ । 2023



రామాలయంలో మంత్రి రోజా

మంగళగిరి : రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా శుక్రవారం నూతక్కి అన్నపురెడ్డి రామాలయాన్ని సందర్శించారు. స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల) : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద శుక్రవారం 4,322 క్యూసెక్కులు విడుదల చేశారు.

పోలీస్ అమర వీరుల స్థూపం సిద్ధం



నగరంపాలెం(గుంటూరు): పోలీస్ అమర వీరుల దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. గుంటూరు నగరంపాలెంలోని అమరవీరుల స్థూపం ముస్తాబైంది. శనివారం ప్రత్యేక కార్యక్రమం జరగనుంది.

న్యూస్‌రీల్

వీణాపాణిగా బాలచాముండేశ్వరి



అమరావతి: దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా అమరావతి బాలచాముండిక సమేత అమరేశ్వరాలయంలో శుక్రవారం బాలచాముండేశ్వరిని చదువులతల్లి సరస్వతి దేవిగా అలంకరించారు. ఆశ్వీయుజ శుద్ధసప్తమి మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతిదేవి అలంకారంలో బాలచాముండేశ్వరి భక్తుల పూజలందుకున్నారు. అర్చకులు సహస్ర కుంకుమార్చన, దేవిఖడ్గమాల, త్రిశల, లలితా సహస్ర నామార్చన, శ్రీచక్రార్చన నిర్వహించారు. అలాగే ఆలయంలోని జ్వాలాముఖి, మహిషాసురమర్దని అమ్మవార్లకూ ప్రత్యేక పూజలు చేశారు. శ్రీవాసవీ కన్యక పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి సరస్వతీదేవి అలంకారం చేసి సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు.

రైతుల సమక్షంలో రీసర్వే పనులు పూర్తిచేయండి



నరసరావుపేట: భూములు రీ-సర్వే పనులు రైతుల సమక్షంలో చర్చించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత డివిజనల్, మండల రెవెన్యూ అధికారులు, సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి డీఆర్వో, ఆర్డీఓలు, తహసీల్దార్లు, సంబంధిత జిల్లా అధికారులతో వెబెక్స్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అసైన్డ్, ఇనాం భూములు, మ్యుటేషన్ కన్వర్షన్, సబ్ డివిజన్, ఎఫ్-లైన్ పిటిషన్లు వ్యవసాయ భూముల మార్పులు వంటి విషయాలపై సుదీర్ఘంగా చర్చించి పలు సలహాలు అందజేశారు.

రద్దయిన రైళ్లు పునరుద్ధరణ

లక్ష్మీపురం(గుంటూరు పశ్చిమ) : సౌత్ సెంట్రల్ రైల్వే గుంటూరు డివిజన్ ప్రయాణికుల సౌకర్యార్థం దసరా పండుగను పురస్కరించుకుని గతంలో రద్దయిన రైళ్లను ఈ నెల 23 నుంచి 26వ తేదీ వరకు పునరుద్ధరించినట్లు సీనియర్ డీసీఎం దినేష్‌కుమార్ శుక్రవారం తెలిపారు. నంబర్ 07783 విజయవాడ-గుంటూరు రైలు, 07779 గుంటూరు-మాచర్ల, 07580 మాచర్ల-నడికుడి, 07579 నడికుడి-మాచర్ల, 07780 మాచర్ల-గుంటూరు, 07788 గుంటూరు-మాచర్ల రైళ్లను ఈనెల 23 నుంచి 26 వరకు కేటాయించినట్లు తెలిపారు.

ఐదుగురికి ఎస్‌ఐలుగా ఉద్యోగోన్నతి

నగరంపాలెం(గుంటూరు పశ్చిమ): ఐదుగురు ఏఎస్‌ఐలకు ఎస్‌ఐలుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ గుంటూరు రేంజ్ ఐజీ జి.పాలరాజు ఉత్తర్వులు జారీ చేశారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న బి.సాంబశివరావు, వి.సత్యనారాయణ, ఎం.ఎస్.వెంకటేశ్వర్లు, వై.సుబ్బారావు, ఎస్.ఎం.సుభానీలకు ఎస్‌ఐలుగా ఉద్యోగోన్నతి కల్పించి గుంటూరు జిల్లాకు కేటాయించారు.

ఇంటర్ ఫెయిలైన విద్యార్థులకు సదవకాశం

నరసరావుపేట ఈస్ట్: ఇంటర్మీడియెట్ ఫెయిలైన విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లింపు గడువును బోర్డు పొడిగించినట్టు పల్నాడు జిల్లా డీఐఈఓ ఎం.నీలావతిదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి నెలలో జరగనున్న పరీక్షల ఫీజు గడువును నవంబర్ 30వ తేదీ వరకు పొడిగించినట్టు వివరించారు. జిల్లాలో ఇంటర్మీడియెట్ ఫెయిలై, డ్రాపవుట్స్, జనరల్, ఒకేషనల్ కోర్సుల విద్యార్థులు జ్ఞానభూమి పోర్టల్ ద్వారా పరీక్ష ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు. ఫెయిలైన విద్యార్థి అడ్మిషన్ పొంది అన్ని పరీక్షలకు హాజరైతే ఎక్కువ మార్కులు వచ్చిన దానిని పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. తిరిగి అడ్మిషన్ పొందిన విద్యార్థులు జగనన్న అమ్మఒడి, విద్యా కానుక, గోరుముద్ద వంటి పథకాలకు అర్హులని వివరించారు.

నిలువిత్తు సాయం

- సబ్సిడీ విత్తనాలు వచ్చేశాయ్
- రైతులకు శనగ, మినుము, పెసర విత్తనాల పంపిణీ
- రైతుభరోసా కేంద్రాలలో రిజిస్ట్రేషన్

సాక్షి ప్రతినిధి, బాపట్ల: ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై విత్తనాలు అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ప్రస్తుత సీజన్‌కు అనుగుణంగా శనగ, మినుము, పెసర విత్తనాలను ఇవ్వాలని నిర్ణయించింది. తక్షణం పంపిణీకి శ్రీకారం చుట్టింది. దీనికోసం రైతుభరోసా కేంద్రాల్లో పేర్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించింది. ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలోని మండలాల్లో రైతులు శనగ, మినుము పంటలను అధికంగా సాగుచేస్తారు. దీంతో ఇక్కడి రైతులకు సబ్సిడీపై విత్తనాలను ప్రభుత్వం అందించనుంది. దీంతోపాటు రబీలో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని మండలాల్లో పెసర విత్తనాలను సబ్సిడీపై అందించనున్నారు. గత ఏడాది 30 శాతంగా ఉన్న విత్తనాలపై సబ్సిడీని ఈ ఏడాది 40 శాతానికి ప్రభుత్వం పెంచింది.

జిల్లాకు విత్తనాలు ఇలా..	
రకం	క్వింటాళ్లలో
శనగ	14,998
మినుము	365
పెసర	97

1.50 లక్షల ఎకరాల్లో శనగ

అద్దంకి, చీరాల, పర్చూరు నియోజకవర్గాల పరిధిలో ప్రస్తుతం రైతులు శనగ పంటను అధికంగా సాగు చేయనున్నారు. వ్యవసాయశాఖ అంచనా ప్రకారం ఈ సీజన్‌లో 1.50 లక్షల ఎకరాల్లో శనగ సాగు కానుంది. నాగార్జున సాగర్ ఆయకట్టులో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో వరి, మిర్చి సాగు తగ్గింది. ఏటా ఈ ప్రాంతంలో 35 వేల ఎకరాల్లో మిర్చి పంట సాగుచేసేవారు. ఈ సారి మిర్చిని 10 వేల ఎకరాలకు కుదించారు. దీంతో వరి, మిర్చి స్థానంలో శనగ, మినుముల సాగుకు రైతులు సిద్ధమవుతున్నారు. దీంతో ఏటా ఈ సీజన్‌లో 10 వేల ఎకరాల్లో సాగయ్యే మినుము పంట 15 వేల ఎకరాలకు పెరగనుంది. 80 వేల ఎకరాల్లో సాగయ్యే శనగ ప్రస్తుతం 1.50 లక్షల ఎకరాల్లో సాగుకానుంది. దీంతో 14,998 క్వింటాళ్ల జేజీ-11, కాక్-2 రకాల శనగ విత్తనాలను, 365 క్వింటాళ్ల మినుము విత్తనాలను సర్కారు పంపిణీ చేయనుంది. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని రేపల్లె, భట్టిప్రోలు, చెరుకుపల్లి, నిజాంపట్నం మండలాల పరిధిలో కర్షకులకు 97 క్వింటాళ్ల పెసర విత్తనాలను సరఫరా చేయనుంది.



యద్దనపూడిలో రైతులకు సబ్సిడీపై శనగ విత్తనాలను పంపిణీ చేస్తున్న వ్యవసాయాధికారులు

ఉమ్మడి ప్రకాశంలో మండలాల వారీగా శనగ విత్తనాల పంపిణీ ఇలా..	
నియోజకవర్గం	క్వింటాళ్లు
అద్దంకి	397
కొరిశపాడు	536
మార్టూరు	1,445
బల్లికురవ	180
జె.పంగులూరు	555
సంతమాగులూరు	350
పర్చూరు	3,835
ఇంకొల్లు	3,100
కారంచేడు	1,020
యద్దనపూడి	2,750
చినగంజాం	830

శనగపై సబ్సిడీ ఇలా...

శనగలు జేజీ-11 రకం క్వింటాల్ ధర రూ.8,100 కాగా ఇందులో 40 శాతం సబ్సిడీ రూ.3,240 పోను మిగిలిన రూ.4,860 రైతులు చెల్లించాల్సి ఉంటుంది. కాక్-2 రకం క్వింటాల్ ధర రూ.14,050 ఉంది. ఇందులో రూ.5,620 సబ్సిడీ పోను రైతులు రూ.8,430 చెల్లించాలి.

ఆర్‌బీకేల్లో పేర్లు నమోదు చేసుకోవాలి



ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలను అందిస్తోంది. ఇప్పటికే విత్తనాలను సిద్ధం చేశాం. యద్దనపూడిలో విత్తన పంపిణీ ప్రారంభమైంది. శనగ, మినుము, పెసర విత్తనాలను పంపిణీ చేస్తున్నాం. అన్ని రకాల విత్తనాలకూ 40 శాతం సబ్సిడీ వర్తిస్తుంది అవసరమైన వారు రైతుభరోసా కేంద్రాల్లో పేర్లను నమోదు చేసుకోవాలి. ఇండెంట్ ప్రకారం ఇంకా అవసరమైతే విత్తనాలను తెప్పించి పంపిణీ చేస్తాం. విత్తన కొరత లేకుండా సర్కారు చర్యలు చేపడుతోంది.

– అబ్దుల్ సత్తార్,
జిల్లా వ్యవసాయాధికారి, బాపట్ల జిల్లా

ప్రణాళికాబద్ధంగా సాగునీటి సరఫరా

కలెక్టర్ రంజిత్‌బాషా

బాపట్ల: సాగర్ ఆయకట్టు చివర భూములకూ నీరందేలా అధికారులు సమగ్ర ప్రణాళికతో సాగునీరు సరఫరా చేయాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా ఆదేశించారు. జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో జరిగింది. పంటల సంరక్షణపై రూపొందించిన కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వారాబందీ ద్వారా నీరు సరఫరా చేయాలని చెప్పారు. ప్రస్తుతం 4,600 క్యూసెక్కులు కాలువలకు విడుదలవుతోందని, అంతర్గతంగా వారాబందీ అమలు జరుగుతోందని వెల్లడించారు. స్థానిక పరిస్థితుల ఆధారంగా అవసరమైనచోట పోలీసు బందోబస్తు ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించి నివేదించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అక్టోబర్‌లో సగటున 120 మిల్లీమీటర్ల వర్షం కురవాల్సి ఉండగా కేవలం 27 మిల్లీమీటర్లు మాత్రమే నమోదైందని పేర్కొన్నారు. ఎన్‌ఎస్పీ కాలువ పరిధిలోని 13 మండలాలలో ధాన్యానికి బదులుగా మెట్టపంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

మత్స్య సాగుకు కేంద్ర ప్రభుత్వం బీమా

మత్స్య సాగుకు కేంద్ర ప్రభుత్వం బీమా వర్తింపజేయనుందని కలెక్టరు పి.రంజిత్ బాషా చెప్పారు. జిల్లాలో 20 వేల ఎకరాలలో చేపలు, రొయ్యలు సాగవుతుండగా కేవలం 9,500 ఎకరాలను మాత్రమే అప్సడా చట్టం ప్రకారం.. రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు వెల్లడించారు. మిగిలిన చెరువులకు రిజిస్ట్రేషన్ పూర్తయితేనే బహుళ ప్రయోజనాలు ఉంటాయన్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియ ప్రారంభించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మినీ గోకులాల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

చివరి భూములకూ సాగునీరు అందించాలి

శివారు భూములకూ సాగునీరు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మంతెన దశరథ మహారాజు కోరారు. ఇలాంటి పరిస్థితులలో మెట్ట పంటలపై అధికారులు అవగాహన కల్పించాలన్నారు. కోస్తా తీర ప్రాంతాలలో కొబ్బరిచెట్ల సాగుకు రైతులను చైతన్యపరచాలన్నారు. సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి షేక్ అబ్దుల్ సత్తార్, ఎల్‌డీఎం శివకృష్ణ, పశుసంవర్ధక శాఖ అధికారి హనుమంతరావు, మత్స్యశాఖ అధికారి పి.సురేష్, ఉద్యానవన శాఖ ఏడీ జె.జెన్నెమ్మ పాల్గొన్నారు.

ఉద్యోగులు సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకోవచ్చు

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌ను వారు స్వేచ్ఛగా ఉపయోగించుకోవాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా సూచించారు. ప్రతి నెలలో మూడో శుక్రవారం ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌సెల్‌లో 12 మంది ఉద్యోగులు తమ సమస్యలను వివరించుకున్నారు. కార్యక్రమంలో జేసీ శ్రీధర్ పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

జనఝరి.. భక్తి హారతి

అశేష భక్తజనావళి జయజయధ్వానాలతో ఇంద్రకీలాద్రి మార్మోగింది. అక్షరప్రదాయిని వైదేహి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకునేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన భక్తులతో దుర్గమ్మ ఆలయం పోటెత్తింది. దసరా శరన్నరాత్రి ఉత్సవాల్లో శుక్రవారం జగన్మాత జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం రోజున సర్వస్వతీ దేవిగా కొలువుదీరారు. అర్ధరాత్రి నుంచే అమ్మవారి దర్శనం కోసం భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. ఉదయమంతా భక్తి పారవశ్యం. సాయంత్రం ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభోగంతో ఇంద్రగిరి మురిసి మెరిసిపోయింది. అన్ని శాఖల సమన్వయంతో పనిచేయడంతో భక్తులు ఇబ్బందుల్లేకుండా దర్శనం పూర్తి చేసుకొని వెళ్లారు.



అమ్మ దర్శనానికి తరలివస్తున్న భక్తులు

కళాకారిణి నృత్యాభినయం



- మూలానక్షత్రం నేపథ్యంలో కిక్కిరిసిన దుర్గమ్మ కొండ
- సరస్వతీ దేవిగా కొలువుదీరిన అమ్మవారు
- పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దసరా మహోత్సవాలలో అత్యంత కీలకమైన మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా పోలీసు, రెవెన్యూ, దేవదాయ శాఖలతో పాటు ఇతర ప్రభుత్వ శాఖలు తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి. వినాయకుడి గుడి నుంచి ప్రారంభమైన భక్తులు అమ్మవారిని దర్శించుకొని కొండ దిగేందుకు మూడు నుంచి నాలుగు గంటలు పట్టిందని పేర్కొంటున్నారు. సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకూడదనే భావనతో అమ్మవారి దర్శనానికి విచ్చేసే ప్రతి ఒక్కరిని క్యూలైన్‌లోనే కొండపైకి అనుమతించారు. కొండపైకి పూర్తిగా వాహనాల రాకపోకలను నిలిపివేశారు. కేవలం వీవీఐపీల వాహనాలను మాత్రమే అనుమతించారు.



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అమ్మ చిత్రపటం బహూకరిస్తున్న దేవదాయ మంత్రి కొట్టు సత్యనారాయణ

పూజలు ఇలా..

తెల్లవారుజామున అమ్మవారికి సరస్వతీదేవిగా అలంకరణ, పూజా కార్యక్రమాల అనంతరం 1.20 గంటలకు భక్తులను దర్శనానికి అనుమతించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, సీపీ టి.కె.రాణా దంపతులు, ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు, ఈవో కేఎస్ రామారావు దంపతులు, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, పాలక మండలి సభ్యులు అమ్మ వారిని తొలి దర్శనం చేసుకుని పూజలు జరిపించుకున్నారు. అనంతరం భక్తులకు అమ్మవారిదర్శనానికి అనుమతించారు.

21 గంటల పాటు దర్శనాలు..

శుక్రవారం తెల్లవారుజామున 1.20 గంటలకు దర్శనం ప్రారంభమై అర్ధరాత్రి 12 గంటల వరకు కొనసాగింది. ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం 12 గంటలకు అమ్మవారికి పంచభోగాలు, మధ్యాహ్నం 3.20 నుంచి 4.10 వరకూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పణ, సాయంత్రం 6.30 గంటల నుంచి 7.30 గంటలకు వరకు అమ్మవారికి మహానివేదన, పంచహారతుల నిమిత్తం దర్శనం నిలిపివేశారు. మిగిలిన 21 గంటల పాటు గంటకు సుమారు పదివేల చొప్పున 2.10 లక్షల మందికి అమ్మవారి దర్శనం కల్పించారు. సరస్వతీదేవి అలంకారంలో దుర్గమ్మను మాజీ మంత్రి పుష్ప శ్రీవాణి దర్శించుకున్నారు.

త్యాగానికి చిహ్నమే పోలీస్

- ఎస్పీ వకుల్ జిందాల్
- నేడు పోలీసు అమరవీరుల దినోత్సవం
- 31వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు

బాపట్లటౌన్: పోలీస్ సంస్మరణ దినోత్సవంలో భాగంగా ఈనెల 21 నుంచి 31వ తేదీ వరకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. శనివారం పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ గ్రౌండ్‌లో శుక్రవారం పరేడ్ రిహార్సల్స్, ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు. ఎస్పీ వకుల్‌జిందాల్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల కార్యక్రమానికి హాజరయ్యే వీఐపీలు, కార్యక్రమాన్ని వీక్షించేందుకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. తొలుత పరేడ్ గ్రౌండ్‌లో మాక్‌డ్రిల్ నిర్వహించారు. కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ టి.వెంకటేశులు, చీరాల డీఎస్పీ ఎస్.ప్రసాద్‌రావు, రేపల్లె డీఎస్పీ టి.మురళీకృష్ణ, అడ్మిన్ ఆర్‌ఐ ఎల్. మన్మథరావు, వెల్ఫేర్ ఆర్‌ఐ బి.శ్రీకాంత్ నాయక్, ఎస్‌బీ సీఐ సూర్యనారాయణ పాల్గొన్నారు.

ప్రత్యేక కార్యక్రమాలు ఇవే..

- శనివారం పోలీసు అమర వీరుల స్థూపం వద్ద నివాళి. అన్ని సబ్‌డివిజన్ల పరిధిలోని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు.
- 22, 24 తేదీల్లో పోలీసు అమరుల గ్రామాలు/పట్టణాల సందర్శన. అమరులు చదివిన పాఠశాలలు/కళాశాలలకు వెళ్లి వారి ఫోటోలు పెట్టి నివాళి అర్పించే కార్యక్రమం.
- 26, 27 రెండురోజులపాటు సబ్ డివిజన్/సర్కిల్ కార్యాలయాలు, పోలీసు స్టేషన్లలో ఓపెన్ హౌస్.
- 28న ఉదయం జిల్లా హెడ్ క్వార్టర్లు, అన్ని సబ్ డివిజన్లలో పోలీసులకు, ప్రజలకు మెడికల్ క్యాంపులు, మధ్యాహ్నం నుంచి విద్యార్థులకు వక్తృత్వ పోటీలు.
- 29న రక్తదాన శిబిరం. ఆన్‌లైన్ సెమినార్లు
- 30న డీఎస్పీ, ఏఎస్పీ (ఏఆర్) పోలీసు అమరుల కుటుంబాల్లోని ప్రత్యేక విజయాలు సాధించిన వారికి సన్మానం.
- 31న న్యూస్ పేపర్లు, ప్రింట్ - ఎలక్ట్రానిక్ మీడియాలో విస్తృత ప్రచారం కల్పించడం ద్వారా ''రాష్ట్రీయ ఏక్తా దివస్'' నిర్వహణ.



పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచుతున్న ఎస్పీ వకుల్‌జిందాల్

చీరాల- బాపట్ల మధ్య మూడో లైన్ పనులు పూర్తి

పూర్ణానందంపేట(విజయవాడ పశ్చిమ): దక్షిణ మధ్య రైల్వే విజయవాడ-గూడూరు మధ్య చేపట్టిన మూడో లైన్ విద్యుదీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం 2015-16 బడ్జెట్‌లో కేటాయించిన నిధులతో చేపట్టిన ఈ ప్రాజెక్టులో భాగంగా విజయవాడ డివిజన్ పరిధిలోని చీరాల- బాపట్ల మధ్య 16.7 కిలో మీటర్ల విద్యుత్ పనులు చేపట్టి పూర్తి చేసినట్లు రైల్వే అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. దీని ద్వారా ఈ మార్గంలో నడిచే గూడ్స్, ప్యాసింజర్ రైళ్లకు సౌలభ్యంగా ఉంటుందన్నారు.

రోగులకు అందుబాటులో అన్ని రకాల సేవలు

డీఎంహెచ్‌వో డాక్టర్ విజయమ్మ

పర్చూరు (చినగంజాం): జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో రోగులకు అన్ని రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని డీఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ విజయమ్మ పేర్కొన్నారు. మండలంలోని ఇనగల్లు గ్రామ సచివాలయంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆమె పరిశీలించి వైద్యులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరికి వైద్యం సక్రమంగా అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అన్ని రకాల వైద్య పరీక్షలను పరిశీలించి ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. 330 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని వైద్యులు ఆమెకు తెలిపారు. వైద్యులు డాక్టర్ పీ మైత్రేయి, డాక్టర్ ఎం. గౌతం, డాక్టర్ విశాల్, డాక్టర్ చరణ్, నేత్ర విభాగం డాక్టర్ నాగరాజులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వీ ప్రద్యుమ్నకుమార్, ఎంఈఓ వెంకటరామయ్య, పంచాయతీ కార్యదర్శి జీ పరీక్షిత్, నరిశెట్టి శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, ఇనగల్లు, చిననందిపాడు వలంటీర్‌లు, అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రిలో ప్రసవాలు పెంచాలి

స్వర్ణ (కారంచేడు): సీహెచ్‌సీల్లో ప్రసవాల సంఖ్య మరింత పెంచేలా వైద్యాధికారులు, సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకోవాలని డీఎంహెచ్ఓ డాక్టర్ విజయమ్మ ఆదేశించారు. శుక్రవారం ఆమె మండలంలోని స్వర్ణ పీహెచ్‌సీలో కారంచేడు, దగ్గుబాడు, స్వర్ణ పీహెచ్‌సీల వైద్యాధికారులు, సూపర్‌వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కొన్ని పీహెచ్‌సీలలో కేవలం 70–80 శాతం మాత్రమే ప్రసవాలు జరుగుతున్నాయన్నారు. వీటిని నూరు శాతానికి పెంచాల్సి ఉందన్నారు. ప్రతి నెలా ప్రతి ఏఎన్ఎం పరిధిలో గర్భిణులు, బాలింతల నమోదులు కూడా మరింత పెంచాలన్నారు. చిన్నారులకు అందించాల్సిన అన్ని రకాల టీకాలు, వ్యాక్సిన్‌లు కూడా క్రమం తప్పకుండా అందించాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల ద్వారా వచ్చిన సిఫార్సులను కచ్చితంగా సమీప ఆసుపత్రికి పంపించి ఆరోగ్యశ్రీ ద్వారా లేదా ఆపరేషన్‌లను త్వరగా అందించేలా కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ప్రస్తుత వాతావరణ పరిస్థితులను బట్టి జ్వరాలు, టైఫాయిడ్, మలేరియా జ్వరాల వ్యాప్తి ఎక్కువగా ఉంటుందన్నారు. వీటిని అరికట్టేందుకు అవసరమైతే సిబ్బంది అక్కడే ర్యాపిడ్ టెస్ట్‌లు చేసి సరైన వైద్య సేవలందించాలని ఆమె ఆదేశించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ జెస్సీ రాణి, డాక్టర్ షాలినీ, డాక్టర్ అనిత, హెచ్ఈ మీనాకుమారి, హెచ్‌వీలు శారమ్మ, వీరమ్మ, సూపర్‌వైజర్‌లు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.


వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో విజయమ్మ

ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు జరిగేదిక్కడే

గుంటూరువెస్ట్(క్రీడలు): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్–14, 17 బాల బాలికల క్రీడా పోటీలను కింది తెలిపిన తేదీల్లో నిర్వహిస్తామని నిర్వహణ కార్యదర్శి జి.ప్రతాప్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26న అండర్–14, 17 బాల బాలికల సాఫ్ట్ టెన్నిస్ పోటీలను తాడికొండలోని ఎస్‌వీఎస్ స్కూల్లో నిర్వహిస్తామన్నారు. 27వ తేదీన అండర్–14, 17 బాల బాలికల లాన్ టెన్నిస్ పోటీలను స్థానిక బీఆర్ స్టేడియంలోనూ ఏర్పాటు చేశామన్నారు. టెన్నిస్ బాల్‌ను క్రీడాకారులే తెచ్చుకోవాలన్నారు. బొప్పుడిలోని జెడ్పీహెచ్ఎస్ స్కూల్లో టెన్నికాయిట్ పోటీలు, తక్కెళ్లపాడులోని జెడ్పీహెచ్ఎస్ స్కూల్లో అండర్–14 బాల బాలికల త్రోబాల్ పోటీలను, గుంటూరులోని శుభం క్రికెట్ అకాడమీలో అండర్–14, 17 బాలబాలికల ఆర్చరీ పోటీలు ఉంటాయన్నారు.

మకరంద మాధుర్యం శంకర సాహిత్యం

పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు



పాత గుంటూరు: శంకర సాహిత్యం దివ్యానంద మకరంద మాధుర్యమని పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు అన్నారు. శుక్రవారం శ్యామలానగర్ శ్రీ గణేష్ గాయత్రి సంతోషిమాత దేవాలయం ప్రాంగణంలో వేద పరిషత్ స్వర్ణోత్సవాలలో భాగంగా గరికపాటి నరసింహారావు ప్రవచనంలో ఆదిశంకరుల అద్వైతామృత తత్త్వం గురించి వివరించారు. పండిత పామర జనరంజకమై విరాజిల్లిన సాహిత్యాన్ని ఆదిశంకరులు సృష్టించారన్నారు. ప్రాణాయామ అభ్యాసం వల్ల మనస్సు నెమ్మదిస్తుందన్నారు. పువ్వు, నవ్వు చూడగలిగితే ఆత్మ మేల్కొంటుందన్నారు. ఆధ్యాత్మిక అభివృద్ధే నిజమైన అభివృద్ధి అని చెప్పారు. అద్దంలో కనిపించే నగరం అద్దం తీయగానే మాయమైనట్టు జగత్ కూడా మిథ్య అన్నారు. కార్యక్రమంలో వేదపరిషత్ కార్యదర్శి సింహాద్రి శాస్త్రి, కార్యవర్గ సభ్యులు, వేద విద్యార్థులు, సాహితీ ప్రియులు పాల్గొన్నారు.

కారు ఢీకొని మహిళ దుర్మరణం

భర్తకు రోడ్డు ప్రమాదం తెలిసి వెళ్తుండగా దుర్ఘటన


రేఖ మృతదేహం

గుంటూరు రూరల్: భర్తకు రోడ్డు ప్రమాదం జరిగిందని తెలిసి రోడ్డు దాటుతున్న భార్య కారు ఢీకొని మృతి చెందిన ఘటన నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ఐ రోశయ్య తెలిపిన వివరాల ప్రకారం నల్లచెరువు 2వ లైనుకు చెందిన ఉప్పు రేఖ వంటపని చేస్తూ జీవిస్తుంది. ఈ క్రమంలో సాయంత్రం పొత్తూరు సమీపంలో వంటపనికి వచ్చిన రేఖను కలిసేందుకు భర్త ధనమూర్తి ఆమె వద్దకు వచ్చాడు. హైవే రోడ్డుకు అవతలి వైపు దిగి రోడ్డు దాటుతుండగా చిలకలూరిపేట నుంచి వస్తున్న కారు అతనికి ఢీకొంది. ప్రమాదంలో అతనికి ఎటువంటి గాయాలు కాలేదు. అదే సమయంలో హైవే రోడ్డుకు అవతలి వైపునున్న రేఖ భర్తకు ప్రమాదం జరిగిన సంఘటన చూసి ఆవేదనతో రోడ్డును దాటుతుండగా గుంటూరు నుంచి చిలకలూరిపేట వైపు వెళుతున్న కారు రేఖను ఢీకొంది. ప్రమాదంలో రేఖ తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలిసిన నల్లపాడు పోలీసులు సంఘటన స్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జీజీహెచ్ మార్చురికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పాత కలప దుకాణాల్లో అగ్నిప్రమాదం

చిలకలూరిపేట: పట్టణంలోని ఓల్డ్ బ్యారన్‌నగర్ శుక్రవారం తెల్లవారుజామున జరిగిన అగ్నిప్రమాదంలో భారీ ఆస్తి నష్టం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఓల్డ్ బ్యారన్‌నగర్‌లో పాత కలప దుకాణాలు విస్తరించి ఉంటాయి. పాత భవనాలు, ఇతర కట్టడాలు కూల్చివేసినప్పుడు వాటి నుంచి వచ్చే కలపను సేకరించి తిరిగి తలుపులు, దర్వాజాలు, కిటికీలు వంటివి తయారుచేసి విక్రయిస్తుంటారు. ఈ నేపథ్యంలో శుక్రవారం తెల్లవారుజామున 3గంటల సమయంలో ఈ దుకాణాల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పక్కపక్కనే దుకాణాలు ఉండటంతో మూడు దుకాణాలు షెడ్లతో సహా పూర్తిగా కాలి నేలమట్టమయ్యాయి. మరో దుకాణం పాక్షికంగా కాలిపోయింది. వీటితోపాటు మంటల వేడికి దుకాణాల పక్కనే ఉన్న మసీదు గోడలు సైతం బీటలు వారాయి. అన్ని దుకాణాల్లో టేకు సరుకు ఉండటంతో భారీగా నష్టం చోటుచేసుకుంది. ఈ అగ్ని ప్రమాదానికి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణమని భావిస్తున్నారు. షెడ్లు, అందులో కలపతో సహా దుకాణాలు పూర్తిగా దగ్ధం కావడంతో రూ.50 నుంచి 60 లక్షల వరకు నష్టం వాటిల్లి ఉంటుందని అంచనా వేస్తున్నారు. సమాచారం అందుకున్న జిల్లా అగ్నిమాపక అధికారి ఎస్ శ్రీధర్, చిలకలూరిపేట, నరసరావుపేట అగ్నిమాపక అధికారులు ఎస్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎంవీ సుబ్బారావు సిబ్బందితో కలసి అగ్నిమాపక వాహనాల ద్వారా మంటలను అదుపు చేశారు. లేని పక్షంలో సమీపంలో ఉన్న ఇతర దుకాణాలకు మంటలు వ్యాపిస్తే నష్టం భారీగా ఉండేదని భావిస్తున్నారు.


ఆహుతి అవుతున్న కలప దుకాణాలు

ఆర్టీసీ కండక్టర్‌కు అభినందనలు


నగదు బహుమతి అందిస్తున్న డీపీటీవో విజయకుమార్‌రెడ్డి

చీరాల అర్బన్: ఆర్టీసీ డిపోలో మహిళా కండక్టర్‌కు అవార్డు లభించింది. అత్యధిక ఈపీకే సాధించిన నేపథ్యంలో శుక్రవారం బాపట్ల జిల్లా ప్రజారవాణా శాఖాధికారి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డీపీటీవో వై.విజయకుమార్‌రెడ్డి నగదు బహుమతిని అందించారు. చీరాల డిపోలో పల్లెవెలుగు కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వి.సుజాతకుమారి గురువారం అధికంగా కిలో మీటర్‌కు రూ.60.82 తీసుకువచ్చారన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగదు బహుమతిని అందించి ప్రత్యేకంగా అభినందించారు. సిబ్బంది సమష్టి కృషితో పనిచేసి అధిక ఆదాయం తీసుకురావడం వలన సంస్థను అభివృద్ధి పథంలో నడిపించవచ్చన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ జె.శ్యామలకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

అమెరికా తెలుగు సాహిత్య సదస్సుకు 'బీరం'


బీరం సుందరరావు

చీరాల అర్బన్: ఈనెల 21 ,22 తేదీల్లో అమెరికాలోని సిలికానాంధ్ర యూనివర్శిటీలో జరగనున్న అమెరికా తెలుగు సాహిత్య సదస్సులో ప్రసంగించేందుకు ఆహ్వానం అందినట్లు ప్రముఖ కవి డాక్టర్ బీరం సుందరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చీరాలకు చెందిన విశ్రాంత తెలుగు అధ్యాపకులు, ప్రముఖ కవి డాక్టర్ బీరం సుందరరావుకు వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో జరిగే సదస్సుకు వివిధ దేశాలకు చెందిన తెలుగు కవులు, రచయితలు హాజరవుతున్నారు. సుందరరావు 'తెలుగు కవిత్వంలో కొత్త గొంతులు' అనే అంశంపై ప్రసంగించనున్నారు. ఈ ఏడాది జులైలో అమెరికాలో జరిగిన తానా మహాసభలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా చీరాలకు చెందిన పలువురు రచయితలు, వివిధ సంస్థల ప్రతినిధులు ఆయనకు అభినందనలు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే జగనన్నకు చెబుదాం

- జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్
- సత్తెనపల్లి నుంచి 14 అర్జీలు


అర్జీదారుడితో మాట్లాడుతున్న పల్నాడు జేసీ శ్యామ్‌ప్రసాద్

సత్తెనపల్లి: ప్రజా సమస్యల పరిష్కారానికే జగనన్నకు చెబుదాం(స్పందన) నిర్వహించడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ.శ్యామ్‌ప్రసాద్ అన్నారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా సమస్యలతో ఇబ్బంది పడేవారు జిల్లా కేంద్రానికి వచ్చే పని లేకుండా ఎక్కడికక్కడ క్షేత్రస్థాయిలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలను స్వీకరించి వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. జగనన్నకు చెబుదాంలో వచ్చిన అర్జీలను పరిశీలించి అధికారులు పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సత్తెనపల్లి నుంచి మొత్తం 14 అర్జీలు రాగ వాటిని అధికారులు స్వీకరించారు. ముందుగా పలువురు అర్జీదారులు తమ సమస్యలను జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌కు వివరించారు. కార్యక్రమంలో సత్తెనపల్లి ఆర్డీవో బీఎల్ఎన్ రాజకుమారి, మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి, తహసీల్దార్ ఎస్.సురేష్, ఎంపీడీవో జీవీ సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -II
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad

O.A. No. 16 of 2023

HDFC Bank Ltd., ...Applicant
AND
Avvaru Designs & Others ...Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
1. **Mr.Avvaru Designs**, Rep by its Proprietor, H. No. 6-3-316/31, Ground Floor, maruthi Nagar, Yellareddy Guda, Hyderabad, Telangana-500016. Mobile No. 9849576975
2. **Swathi Avvaru**, D/o. Harumantha Rao Guru Age:38 Years, Occ: Business, R/o. 98/2RT, S.R. Nagar, Hyderabad, Telangana - 500038. Mobile No.: 9291396139.
3. **Ravichandra Avvara**, S/o. Musalaiah Avvaru, Age: 44 Years, Occ: Business, R/o. 98/2RT, SR Nagar, Hyderabad, Telangana - 500038. Mobile: 9849578975.
4. **Adilakshmi Avvaru**, D/o. Venkateshwarlu, Thiruveedula, Age: 58 Years, Occ: Business, H. No. 23-7-2/1, Aswan, Var Street, Ramakrishnapuram, Chirala, Andhra Pradesh - 523155. Mobile No. 9247578555.
...Defendant

Please take the summons in the above **O. A. No. 16/2023** filed by the Applicant for Recovery of money of **Rs. 78,06,491.35/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Sakshi"** Telugu Daily and posted the matter in 30-11-2023.

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **30.11.2023 at 10.30 a.m** at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this the **10th day of October, 2023.**

(By order of the Court)

Asst Registrar
Debts Recovery Tribunal - II
Hyderabad

ANDHRA PRADESH STATE CIVIL SUPPLIES CORPORATION LIMITED
(A State Government Undertaking)
Regd.Office: District Civil Supplies Managers office, Bapatla, AP HRDA Compound

Lr.No.P.Admn/Recruitment/Cent Payment/2023 Dt.20.10.2023.

NOTIFICATION

Applications are invited from the interested and eligible local candidates for recruitment of Two(2) Accountant Grade III on contract basis for a period of One (1)Year, One(1) Data Entry Operator on Outsourcing basis in APSCSCL to work at the District Office, APSCSCL Bapatla through District Selection Committee headed by the Joint Collector & EOED. The vacancies are as detailed here under.
The requisite qualification and the monthly remuneration details are as follows.

SL no	Category of Post	No of posts to be recruited	Desired Qualification	Monthly Remuneration
1	Accountant Grade III	One(1)	i) CA/CMA Semi Qualified i.e., Inter Passed B.Com + MBA (Finance) ii) Computer Skills	Rs.30,000/-
2	Accountant Grade III	One(1)	i) M.Com ii) Computer Skills	Rs.27,000/-
3	Data Entry Operator	One(1)	i) any Degree with Proficiency in MS Office applications ii) Computer Skills	Rs.18,500/-

Maximum Age Limit. 35 years for General category and 40 years for BC/SC/ST.
The interested candidates can apply by sending their applications to mentioned mail id (dmbapatla9@gmail.com) and the last date for receipt of applications through self/e-mail/Post is 28.10.2023 upto 5 PM. The details of selection criteria for selection of candidates and time lines are available on the website www.apscsc.gov.in.

Address: District Civil Supplies Manager, Room No:21,22,14, Bapatla Collectorate, Bapatla(Dt), AP.

Sd/- JOINT COLLECTOR & EOED
APSCSCL BAPATLA.